విశాలాంధ్ర గోదావరి జిల్లా

ఏలూరు, పశ్చిమగోదావరి

ఫ్యామిలీ ఫిజీషియన్ వినియోగించుకోవాలి

- డాక్టర్ సంతోష్ నాయుడు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వరదరాజపురం గ్రామంలో డాక్టర్ వైయస్సార్ హెల్త్ క్లినిక్ లో భాగంగా శుక్రవారం పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ పి హెచ్ ఆర్ సంతోష్ నాయుడు ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం గ్రామ సచివాలయంలో నిర్వహించారు. బీపీ, షుగర్ ,గర్భవతులు ,బాలింతలు, సాధారణ వ్యాధుల గల వారిని పరీక్షించి ఉచితంగా మందులు ఇచ్చినట్లు వైద్యాధికారి తెలిపారు. ఈ ప్రోగ్రాం లో 67 రకాల మందులు 14 రకాల టెస్టులు, చేస్తారని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ వారి గ్రామంలో ఉండి వైద్య సేవలు అందిస్తారని ఈ అవకాశం ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ క్యాంపులో 191 మందికి పరీక్షలు చేసి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జె విల్సన్ బాబు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశ కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : వేసవికాలం సందర్భంగా గ్రంథాలయాలలో విద్యార్థులకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన వేసవి విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థినీ, విద్యార్థులు వినియోగించుకోవాలని ఉపాధ్యాయులు అనిపెద్ది రాధాకృష్ణశర్మమూర్తి తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవిజ్ఞాన శిబిరంలో శుక్రవారం విద్యార్థిని విద్యార్థులకు రాధాకృష్ణశర్మమూర్తి లెక్కలు సులువుగా ఎలా నేర్చుకోవాలో అని, ఎలా వ్రాయాలి అని, సుమతి పద్యాన్ని విద్యార్థులతో చదివించి వారికి ఆ పద్యం అర్థాన్ని తెలిపారు. రోటరీ క్లబ్ డైరెక్టర్ ఎస్‌బి జిశేఖర్ విద్యార్థులకు చదరంగంలోని మెలకువలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో యు.రాముడు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణ నియోజకవర్గ కన్వీనర్‌గా మల్లువలస రవీంద్ర

విశాలాంధ్ర - ఉండి: టిడిపి నాయి బ్రాహ్మణ సాధికారిక కమిటీ ఉండి నియోజకవర్గ కన్వీనర్ గా ఉండి కి చెందిన టిడిపి యువ నేత మల్లువలస రవీంద్రనాథ్ (రవి) ని నియమించినట్లు శుక్రవారం మీడియాకు రవి తన నియమాకం వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి రాష్ట్రవ్యాప్తంగా నియోజవర్గ, జిల్లా స్థాయి నాయి బ్రాహ్మణ సాధికారిక కమిటీలను నియమించిందన్నారు. భవిష్యత్తులో సాధికారిక కమిటీలు టిడిపి ద్వారా చేతి వృత్తిదారులకు ఎటువంటి సహాయ సహకారాలు అందించాలన్న ఈ కమిటీల ద్వారా అందుతాయని వారు తెలిపారు. రాష్ట్ర మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఈనెల 16వ తేదీన మంగళగిరి టిడిపి కార్యాలయంలో నాయి బ్రాహ్మణ సాధికారిక కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారన్నారు. ఈ కమిటీలు చేతి వృత్తిదారులలో చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తామని రవి వెల్లడించారు. ఈ బ్రాహ్మణ నాయి బ్రాహ్మణ సాధికారత నియోజకవర్గం కమిటీ కన్వీనర్ గా ఎన్నికైన సందర్భంగా ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు, పొత్తూరి వెంకటేశ్వరరాజు, ఉండి మండల టిడిపి అధ్యక్షులు కరిమేరక నాగరాజు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు రవికి అభినందనలు తెలిపారు. నాయి బ్రాహ్మణ సాధికారిక కమిటీకి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

ఎర్రవరం నిర్వాసితుల భూమికి భూమి ఇస్తాం

విశాలాంధ్ర - జీలుగుమిల్లి: పోలవరం నిర్వాసిత గ్రామమైన ఎర్రవరం నిర్వాసితులకు భూమికి భూమి కొంతమందికి ఇవ్వడంలో జాప్యం జరిగిందని వారికి ఇప్పుడు భూమికి భూమి ఇస్తామని జంగారెడ్డిగూడెం ఆర్డీవో కే ఝాన్సీరాణి అన్నారు. శుక్రవారం ఎర్రవరం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. నిర్వాసితుల సమస్యలను దరఖాస్తులు రూపంలో ఇవ్వాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అప్పటిలో నిర్వాసితులకు కొంతమందికి ఇవ్వలేదన్నారు. వారికి భూములు ఇచ్చి పొజిషన్ చూపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి సి కే గీతాంజలి, డిఐ మహి ప్రభు, జీలుగుమిల్లి తహసిల్దార్ బి సందీప్ గౌడ్, మండల సర్వేయర్ శ్రీనివాస్ రెడ్డి, వీఆర్వో మాధురి, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ హిత జీవనశైలిపై అవగాహన...

విశాలాంధ్ర - జీలుగుమిల్లి: ప్రతి ఒక్కరూ పర్యావరణ హిత జీవనశైలి పై అవగాహన కలిగి ఉండాలని జీలుగుమిల్లి ఫారెస్ట్ చెక్ పోస్ట్ ఎఫ్ ఎస్ ఓ వి ధర్మారావు అన్నారు. శనివారం జీలుగుమిల్లి దర్భగూడెం గ్రామాలలో పర్యావరణహిత జీవన శైలిపై సచివాలయంలో , ట్రాలీ ఆటో యూనియన్ సభ్యులతో పర్యావరణం పై ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శక్తి వనరులను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. నీటిని పొదుపుగా వాడుకొని ప్లాస్టిక్ ని నిషేధించాలన్నారు. సుస్థిరమైన ఆహార పద్ధతులను అలవర్చుకోవాలని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి అశోక్, జీలుగుమిల్లి, దర్భగూడెం గార్డులు మారేషు లలిత కుమారి, కొప్పుల సత్యనారాయణ, ఏ హెచ్ ఏ బి నాగరాజు, సిబ్బంది రాఘవులు, రహమత్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాబోయ్ కుక్కలు..

విశాలాంధ్ర - లింగపాలెం : కుక్కల దాడులతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. లింగపాలెం మండలంలో అన్ని గ్రామాలలో వీధి కుక్కల దాడులు జరుగు తున్నాయి. ప్రధానంగా కలరాయన గూడెం, అయ్యపరాజు గూడెంలో వీటి బెడద అధికంగా ఉండటంతో చీకటి పడితే ప్రజలు బయటకు రాలేకపోతున్నారు. రాత్రి సమయంలో ద్విచక్ర వాహనాలపై వెళ్ళే వారిపై దాడి చేస్తున్నాయి. చీకటిపడేలోపు ఇళ్ళకు చేరుకోవాలి. రాత్రయితే ఇళ్ళకు వెళ్ళలేక పొరుగూరు ల్లోనే ఉండిపోతున్నారు. కుక్కల దాడుల్లో ఎవరో ఒకరు మండలంలో గాయాల పాలవుతున్నారు. వీటి దాడులకు హద్దూఅదుపు లేదు. అనేక ప్రాంతాలలో కుక్కల దాడుల్లో పిల్లలు, పెద్దలు మృతి చెందుతున్న సంఘటనలు జరుగుతున్నా వీటి నుంచి రక్షణ కల్పించకపోవటంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వీటి నుంచి ప్రజలను రక్షించే చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులకు మొరపెడుతున్నారు.

వలంటీర్లు సంక్షేమ సారథులు

- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

విశాలాంధ్ర - భీమవరం: ఆపదలో ఉన్నవారికి ఆపద మిత్రులుగా, సంక్షేమ కార్యక్రమాలు అందించే సంక్షేమ సారథులుగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన వాలంటీర్లు వ్యవస్థ అని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు. శుక్రవారం భీమవరంలోని త్యాగరాజు భవన్‌లో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తు న్నారని ఆమె అన్నారు. వలంటీర్ల గౌరవించే కార్యక్రమం వరుసగా మూడో ఏడాది నిర్వహిస్తున్న వాలంటీర్లకు వందనం సన్మాన కార్యక్రమ నిర్వహణ లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వాలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని, వారి సేవలు వెల కట్టలేని వన్నారు. వాలంటీర్ల సేవలకు గుర్తింపుగా సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర లుగా వారిని సత్కరించడం, నగదు ప్రోత్సాహకాలు అందించడం జరుగుతోందన్నారు. ఇప్పుడు పురస్కారం పొందలేని వాలంటీర్లు పోటీ పడి ఉత్తమ సేవలు అందించి వచ్చే సంవత్సరం పురస్కారం అందుకునేలా కృషి చేయాలని తెలిపారు. భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ వాలంటరీ వ్యవస్థ చాలా ముఖ్యమని దీనిని మరింత ముందుకు తీసుకెళ్లి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆయన సూచించారు. జిల్లా జాయింటు కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్ల ఏర్పాటుతో గ్రామ, వార్డు ప్రాంతాలలో పరిపాలన మరింత సులువు అయిందని, వాలంటీర్ల సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. డీసీఎంఎస్ చైర్మన్ వెంద్ర వెంకట స్వామి, రాష్ట్ర సంచార జాతుల కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వెంకన్న, భీమవరం ఎంపీపీ పేరిచర్ల. విజయ నర సింహారాజు, భీమవరం ఆర్డీవో దాసిరాజు, డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టర్ డి.అఖిల, డిఎల్‌డిఓ కేసిహెచ్ అప్పారావు, మున్సిపల్ కమిషనర్ ఎస్.శివ రామకృష్ణ ఉన్నారు.

మద్యం స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి

విశాలాంధ్ర - గణపవరం: అధిక ధరలకు అమ్మాలని ఆశతో ఇతర రాష్ట్రాల చెందిన మద్యాన్ని అమ్ముతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి సుమారు రెండు లక్షల 38 వేల,960 రూపాయల విలువగల మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు పశ్చిమగోదావరి జిల్లా సూపరెంటెంట్ ఆఫ్ పోలీస్(ఎస్పి) యు.రవి ప్రకాష్ తెలిపారు. శుక్రవారం గణపవరం పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గణప వరం మండలం పిప్పర గ్రామంలో రెండు మద్యం స్థావరాలపై పోలీస్ సిబ్బంది మెరుపు దాడి చేసి ఇతర రాష్ట్రానికి చెందిన మద్యం అక్రమంగా రవాణా చేస్తున్నట్లుగా సమాచారంపై దాడులు చేయగా అరుణాచల్ ప్రదేశ్, కర్ణాటక, పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన పెద్ద మొత్తంలో సుమారు రెండు లక్షల 38 వేల,960 రూపాయలు విలువ గల మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ పి తెలిపారు. పిప్పర గ్రామానికి చెందిన రావిపాటి శ్రీనివాసరావు, జుత్తిగ నాగేశ్వరరావు, గాదిరాజు రాంబాబు (రామరాజు), ఐ పాపి నాయుడులను అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో భీమవరం డిఎస్పి, తాడేపల్లిగూడెం డిఎస్పి శ్రీనాథ్, తాడేపల్లిగూడెం రూరల్ సిఐ ఎస్ వివిఎస్ మూర్తి, గణపవరం ఎస్ఐ వేముల వెంకటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ రాజుకి పితృవియోగం

- సంతాపం తెలిపిన ప్రముఖులు

విశాలాంధ్ర - ఉండి: ఉండి మండలం పాందువ్వ గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ, టిడిపి సీనియర్ నాయకులు మంతెన వెంకట సత్యనారాయణ రాజు (పాందువ్వ శ్రీను) తండ్రి విశ్రాంత ఉపాధ్యాయులు మంతెన నారాయణ రాజు అనారోగ్యంతో గత కొన్ని రోజుల నుంచి హైదరాబాదులోని ఏఐజి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు మంతెన వెంకట సత్యనారాయణ రాజు తెలిపారు. మంతెన నారాయణరాజు మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఉండి, పాలకొల్లు ఎమ్మెల్యేలు మంతెన రామరాజు, నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు, మాజీ జెడ్పీ చైర్మన్ ముల్లపూడి బాపిరాజు, ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే, ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, తాడేపల్లిగూడెం టిడిపి ఇంచార్జ్ వలవల బాబ్జి, నెల్లూరు టిడిపి నాయకులు బీద రవిచంద్ర, నరసాపురం పార్లమెంట్ సభ్యులు కనుమూరి రఘురాం కృష్ణంరాజు ఆదేశాల మేరకు కొత్తపల్లి నాగరాజు, ముదుండి సురేంద్ర వర్మ తదితరులు మంతెన నారాయణ రాజు భౌతికకాయానికి నివాళులర్పించి అంజలి ఘటించారు. నారాయణరాజు ప్రతి ఒక్కరిని ఎంతో ఆప్యాయంగా పలకరించే వారని అటువంటి వ్యక్తి మరణం మంతెన వెంకట సత్యనారాయణ రాజు కుటుంబానికి, గ్రామానికి తీరని లోటన్నారు. మంతెన వెంకట సత్యనారాయణ రాజు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు.

మాజీ ఎంపీకి పరామర్శ

విశాలాంధ్ర - లింగపాలెం : హైదరాబాదులోని ప్రైవేటు ఆసుపత్రిలో కాలు ఇన్ఫెక్షన్‌తో చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ ఎంపీ మాగంటి బాబును చింతలపూడి నియోజక వర్గానికి చెందిన పలువురు నాయ కులు వెళ్ళి పరామర్శించారు. లింగపాలెం మండల టీడీపీ అధ్యక్షుడు గరిమెళ్ళ చలపతి, కామ వరపుకోట టీడీపీ మండల అధ్యక్షులు నెక్కలపు గంగాధర్, తెలుగుయువత మండల అధ్యక్షులు పాతూరి మురళీ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు. ఈయన త్వరగా కోలుకుని పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు.

జగనన్న విద్యా కానుకలు సిద్ధం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : జూన్ నెలలో పాఠశాలలు పునః ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులందరికీ జగనన్న విద్యా కానుకలు పూర్తి స్థాయిలో అందించేందుకు సిద్ధం చేసామని డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ నిమ్మగడ్డ రవీంధ్ర భారతి అన్నారు. శుక్రవారం పదాల గ్రామంలోని ఎంపిపి పాఠశాలలో ఉన్న జగనన్న విద్యా కానుక మండల స్టాక్ పాయింట్ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా డివైఇఓ రవీంధ్ర భారతి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల విద్యా ప్రగతిని మెరుగుపరచేందుకు కృషి చేస్తుందని అన్నారు. నాడు, నేడుతో పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలల స్థాయిలో అన్ని మౌళిక వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. అమ్మవడి కార్యక్రమం ద్వారా ఆర్థిక సహకారం అందించి విద్యార్థులకు అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా వనరులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒ పాఠశాల ప్రారంభం మొదటి రోజునే ప్రతీ విద్యార్థికి జగనన్న విద్యా కానుక అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి బత్తుల నానిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇటుక తయారీ కార్మికులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-టీ నరసాపురం: ప్రభుత్వం ఇటుకలు తయారు చేసే కార్మికులను ఆదుకోవాలని ఏఐటీయుసి చింతలపూడి ఏరియా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు డిమాండ్ చేశారు. బొర్రంపాలెం గ్రామంలో ఇటుకలు తయారు చేసే కార్మికుల సమావేశం గంటా పెద్ద ఆంజనేయులు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బుచ్చిబాబు మాట్లాడుతూ ఇటుకలు తయారు చేసే సామాగ్రి ధరలు పెరగడం వలన తయారు చేసిన ఇటుకలకు గిట్టుబాటు ధర లేక ఆర్థికంగా నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేసారు. కార్మికులంతా ఐక్యంగా ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం: అధ్యక్షులు గంటా పెద్ద ఆంజనేయులు కార్యదర్శి కైతేపల్లి రమేష్, సభ్యులు:మానుకొండశ్రీనివాస్,గొలుగూరి సుధాకర్ రెడ్డి, పడాలంటే గంగరాజు, గంగేటి వీర్రాజు, నాదెండ్ల ధర్మరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పూర్తిసామర్థ్యంతో సీడబ్ల్యూసీ గోడౌన్స్ పనిచేసేలా కృషి

ఉపముఖ్యమంత్రి కొట్టు హామీ

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : స్థానిక సి.డబ్ల్యు.సి. గోడౌన్స్‌ను పూర్తిసామర్థ్యంతో పనిచేయించేందుకు కృషిచేస్తానని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ హామీఇచ్చారు. సి.డబ్ల్యు.సి. గోడౌన్స్‌ను పూర్తి సామర్థ్యంతో పనిచేయించాలని, పాడైపోయిన గోడౌన్లను మరమ్మతులు చేయించాలని, సంస్థ ఆదాయాన్ని, కార్మికుల ఉపాధిని కాపాడాలని కోరుతూ ఏఐటి యుసి నాయకులు శుక్రవారం ఉపముఖ్యమంత్రి కొట్టు సత్య నారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. ఉప ముఖ్యమంత్రిని కలిసినవారిలో ఏఐటియుసి రాష్ట్రఉపాధ్యక్షుడు డి.సోమసుందర్, ఏరియాకమిటీ కార్యదర్శి ఓసూరివీర్రాజు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు ఉన్నారు. గోడౌన్లో పేరుకుపోయిన సమస్యలను వారు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ వెంటనే స్పందించారు. హైదరాబాద్‌లోని సి.డబ్ల్యూ.సి. ప్రాంతీయ మేనేజర్ నిర్మల్ బండారితో ఫోన్లో మాట్లాడారు. 72 వేలటన్నుల నిల్వసామర్థ్యం కలిగిన తాడేపల్లిగూడెం గోడౌన్ తమ ప్రాంతానికి ఎంతో కీలకమైనదని, దానిని మూలపెట్టడం తగదని, వెంటనే మరమ్మతులు చేయించాలని కొట్టు సత్యనారాయణ సూచించారు. అవసరం అయితే విషయాన్ని కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళతానని కూడా ఆయన ప్రాంతీయ మేనేజర్‌కు స్పష్టంచేశారు. అనంతరం ఉపముఖ్యమంత్రి స్థానిక గోడౌన్ మేనేజర్‌తో కూడా ఫోన్లో మాట్లాడారు. స్థానికగోడౌన్ నిర్వహణతీరుపై తనకు పలుఫిర్యాదులు వస్తున్నాయని, పనితీరుని మెరుగు పరుచుకోవాలని, సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. గోడౌన్‌ను పూర్తిసామర్థ్యంతో పని చేయించాలని, ఖాతాదారులకు సానుకూల దృక్పథంతో సేవలు అందించాలని ఆదేశించారు. త్వరలో జిల్లాకలెక్టర్‌తో కలిసి తాను గోడౌన్ను సందర్శిస్తానని ఈలోగా త్వరితగతిన మరమ్మతు పనులు జరిగేటట్లు చూడాలని కొట్టు సత్యనారాయణ ఆదేశించారు.

జనసేన ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం

విశాలాంధ్ర - నిడమర్రు: ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ పత్సమట్ల ధర్మరాజు జన్మదిన పురస్కరించుకుని శుక్రవారం నిడమర్రు మండలం పెదనింద్రకొలను గ్రామంలో ఉన్న వంగా సత్య నారాయణ, తంగెళ్ల పెంటయ్య కళ్యాణ మండపంలో నిడమర్రు మండలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిడమర్రు మండల జనసేన పార్టీ అధ్యక్షులు నిమ్మల దొరబాబు ప్రారంభించారు. ఏలూరుకు చెందిన రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు విచ్చేసి దాతల దగ్గర రక్తాన్ని సేకరించారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 40 మంది జన సైనికులు రక్తదానం చేశారు. రక్తదాన శిబిరాన్ని ఉంగుటూరు నియోజకవర్గం జనసేనపార్టీ ఇన్‌చార్జ్ పత్సమట్ల ధర్మరాజు రక్తదాన శిబిరాన్ని సందర్శించి దాతలును అభినందించారు. ఈ రక్తదాన శిబిరంలో జనసేన నాయకులు ఉంగుటూరు నియోజకవర్గ సోషల్ మీడియా ఐటీ ఇన్ చార్జ్ అయితం ప్రసాద్, వంగా రఘు, మాజీ వైస్ ఎంపీపీ జనసేన నాయకులు తోట శ్రీను, తానేటి జోగేశ్వరరావు, బేతు మురళి, కోటి శ్రీను, బద్దిరెడ్డి నందా, గోలి పుండరీకాక్షుడు, వేల్పూరి సరేష్ పాల్గొన్నారు.

ఏలూరు రైల్వే స్టేషన్‌లో రైల్వే అధికారుల ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - ఏలూరు: దక్షిణ మధ్య రైల్వే కమర్షియల్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఏలూరు రైల్వే స్టేషన్‌లో ఆహార పదార్థాలు, అనధికార విక్రయాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహారు. తనిఖీలలో 10 మంది అనధికార విక్రయదారులను గుర్తించి రూ.50వేల జరిమానా వసూలు చేశారు. ఏలూరులో తనిఖీల సందర్భంగా, క్యాటరింగ్ స్టాల్స్, ఫుడ్ యూనిట్లను వాణిజ్య శాఖ అధికారులు, టిక్కెట్ చెకింగ్ స్క్వాడ్‌లు తీవ్రంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా, అన్ని స్టాల్స్, ప్రధాన యూనిట్లలో సరఫరా చేయబడిన భోజనం, స్నాక్స్ నాణ్యతను అధికారులు తనిఖీ చేసి సంతృప్తికరంగా ఉన్నట్లు గుర్తించారు. అదనపు చార్జీలు వసూలుచేస్తున్నట్లు గుర్తించిన విక్రేతలకు కూడా జరిమానా విధించారు. డ్రైవ్‌లో భాగంగా, అధికారులు ఉపయోగించిన ప్యాకేజింగ్ మెటీరియల్‌లు, పరిశుభ్రత పరిస్థితులు, గడువు తేదీ, వెండింగ్ పర్మిట్ల లభ్యత, స్టాల్స్‌లో విక్రేతల మెడికల్ సర్టిఫికేట్‌లను కూడా తనిఖీ చేశారు. అన్ని స్టాల్స్‌లో వెయిటింగ్ స్కేల్, క్యాలిబ్రేటెడ్ మెజరింగ్ గ్లాస్ లభ్యతను కూడా తనిఖీ చేశారు. వి.రవివర్మ, సహాయనిధి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ జరిగింది. కమర్షియల్ మేనేజర్ చంద్రమోహన్, సి టిఐ జనరల్, ఎంకెవి జగన్, డీసీఎం కార్యాలయం, నెల్లూరు, ఒంగోలు, విజయవాడకు చెందిన స్క్వాడ్ టీటీఈలు తనిఖీల్లో పాల్గొన్నారు. ఐ అర్ టి ఎస్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వావిలపల్లి రాంబాబు, విజయవాడ డివిజన్, అధికారులు, సిబ్బంది అందరి ప్రయత్నాలను అభినందించారు.

సుందర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు అమూల్యమైనవి

విశాలాంధ్ర -భీమవరం: సామాజిక సేవా కార్యక్రమాల్లో సుందర్ ఫౌండేషన్ చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలు అమూల్యమైనవని లయన్స్ క్లబ్ జిల్లా జాయింట్ సెక్రటరీ కొమ్మల మురళీకృష్ణ అన్నారు. సుందర్ ఫౌండేషన్, ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల సంయుక్తంగా చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలపై శుక్రవారం కళాశాలలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సుందర్ ఫౌండేషన్ తన ప్రస్థానంలో ఎందరికో ఆసరాగా నిలిచిందన్నారు.

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కాలనీలు వేగంగా పూర్తి చేయాలి

- కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర - ఏలూరు: పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులను వర్షాకాలంలోగా వారికోసం నిర్మించిన కాలనీలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో శుక్రవారం పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల కాలనీల నిర్మాణ పనులపై అధికారులు, కాంట్రాక్టు ఏజెన్సీ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల కాలనీలలో ఇళ్ల నిర్మాణ పనులను వేసవి సీజన్ పూర్తిఅయ్యేలోగా పూర్తి చేసి, నిర్వాసితులను కాలనీలలోనికి తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాలనీలలో పూర్తిగా ఇళ్లల్లో టాయిలెట్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలనీ, వాటితో పాటు కాలనీలలో విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలను కూడా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బేస్మెంట్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను వేసవి సీజన్ పూర్తి అయ్యేలోగా పూర్తి చేయాలన్నారు. నిర్వాసితులకు భూమికి భూమి పరిహారం కింద అందించే భూములకు సంబంధించి కోర్ట్ కేసులను త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జగన్నాధపురం గ్రామంలో నిర్వాసితుల నిర్మాణాలకు సంబంధించి పరిహార అంశాలపై సమస్యాత్మమైనవాటిపై తిరిగి ఎన్యూమరేషన్ చేసి, నిర్వాసితులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. నిర్వాసితుల కాలనీలలో కమ్యూనిటీ హాలు, ప్రభుత్వ ఆసుపత్రి, రైతు బజార్, ఆర్బికే సెంటర్ ల నిర్మాణ పనులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి నిర్మాణాలు చేపట్టి పూర్తి చేయా లన్నారు. ఈ సమావేశంలో పోలవరం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ ఆదిత్య, ఐటిడిఏ ఇంచార్జి ప్రాజెక్ట్ అధికారి సత్య నారాయణ, గృహనిర్మాణ సంస్థ జిల్లా మేనేజర్ నరసింహం, రోడ్లు భవనాల శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ జి.వి. భాస్కర రావు, గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ రమాదేవి పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు చారిత్రాత్మకం

ప్రజలకు పారదర్శకంగా సేవలందిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య చక్కటి వారధిగా వాలంటీర్లు నిలుస్తున్నారని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో 6 గురు సేవామిత్ర, 6 గురు సేవా రత్న, 5 గురుకు సేవా వజ్ర పురస్కారాలు పొందిన వాలంటీర్లకు శాలువా, సర్టిఫికేట్, మెడల్స్‌ను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా బహుకరించారు. తొలుత ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్,జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. 2023 సంవత్సరానికి గాను ఏలూరు జిల్లాకు చెందిన 10163 మంది వాలంటీర్లకు సేవా వజ్ర 37 మందికి , సేవా రత్న క్రింద 169 మందికి , సేవా మిత్ర 9957 మందికి రూ.10 కోట్లను ముఖ్యమంత్రి జగన్ ఆయా వాలంటీర్ల ఖాతాలకు ఎన్.టి.ఆర్. జిల్లాలో జరిగిన సభ నుండి బటన్ నొక్కి జమ చేసారు.

30న మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త అధ్వర్యంలో బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గురుబట్లగూడెం రోడ్, చింతలపూడి నందు ఈ నెల 30నమెగా జాబ్ ఫెయర్ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభి వృద్ధి అధికారి ఈ.తమ్మాజీ రావు తెలిపారు. శుక్రవారం చింతల పూడి శాసనసభ్యులు ఉన్నమట్ల ఎలిజా ఎం.ఎల్.ఏ క్యాంపు కార్యాలయం, జంగారెడ్డిగూడెం నందు పత్రిక సమావేశం నిర్వహించి మెగా జాబ్ మేళాకు సంబందించిన కరపత్రాన్ని విడుదల చేసారు. తమ్మాజీరావు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఇది సువర్ణ అవకాశమని ఈ ప్రభుత్వంలో నిరుద్యోగ యువత కొరకు ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని. నిరుద్యోగ యువత తప్పక ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. ఈ జాబ్ ఫెయిర్ నందు సుమారు 18 కంపెనీల ప్రతి నిధులు నేరుగా పాల్గొని ఎంపిక చేస్తారని అలాగే సుమారు 2000 ఉద్యోగ అవకాశలు కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించటం జరుగుతుందని. ఈ మెగా జాబ్ ఫెయిర్‌కు పదవ తరగతి, ఇంటర్, ఐ.టి.ఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, పి.జి వంటి విద్యార్హతలు ఉండి 18-35 మధ్య వయసు గల వారు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డి గూడెం మున్సిపల్ చైర్మెన్ బత్తిన నాగలక్ష్మి, పట్టణ అధ్యక్షులు చందర్ రావు, మండల అధ్యక్షులు హరి బాబు పాల్గొన్నారు. ఇతర వివరాలకు 965250 3799, 9666322032, 9000803414 ను (9988853335 - టోల్ ఫ్రీ) ను లేదా rb.gy/dv0v9 లింక్ నందు రిజిస్టర్ కావాలని.

లోకాయుక్తలో ఫిర్యాదుపై విచారణ

విశాలాంధ్ర - కలిదిండి: లోకాయుక్తలో నీటి కొళాయి కనెక్షన్‌లో అవకతవకలు జరిగాయని వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేస్తున్నట్లు ఆర్‌డిఓపి. కిషోర్ తెలిపారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం నందు 2011-12లో అప్పటి పాలకవర్గం పంచాయతీలో నీటి కొళాయి కనెక్షన్ కొరకు రూ.15 వేలు వసూలు చేశారని వాస్తవానికి రూ 3500లు వసూలుకు అధిక మొత్తంలో వసూలు చేశారని లోకాయుక్తలో మహేంద్ర వర్మ ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో తహసీల్దార్ తేజోమణి పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్ వీఆర్వోలు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆర్ఏసిపిసి-2, గాయత్రినగర్, విజయవాడ-520008

సవరణ

ది.11-05-2023 తేదీన విశాలాంధ్ర దిన పత్రికలో ప్రచురితమైన శ్రీ మేరజోతు హనుమకుమార్, Vehicle No: AP39A 3452 కు సంబంధించి ఇ-వేలము ద్వారా వాహనం అమ్మకం ప్రకటనలో ఇ-వేలం తేది.20-05-2023 కు బదులుగా ది.24-05-2023 అని చదువుకొనవలెను. మిగిలిన నియమ నిబంధనలలో ఎటువంటి మార్పులేదు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

ఏలూరు జిల్లా, ఉంగుటూరు మండలం, నారాయణపురం గ్రామానికి చెందిన దనేటి గిరిజ, భర్త దనేటి రామమోహన్‌రావు అను నేను నా యొక్క ఒరిజినల్ దస్తావేజులు నెంబర్ 3475 / 2008 రిజిస్టర్ కాబడిన దస్తావేజులు స్థిరాస్తి 1,231/2 విస్తీర్ణం కలిగిన దస్తావేజు ది. 14-05-2023 తేదీన జిరాక్స్ నిమిత్తం ఇంటివద్ద నుండి చేబ్రోలు వెళుతుండగా మార్గ మధ్యలో పడిపోయినవి. ఎవరికైనా దొరికితే నా అడ్రస్‌కి అందజేయగలరు.

దనేటి గిరిజ, భర్త రామమోహన్‌రావు,
నారాయణపురం గ్రామం, ఉంగుటూరు మండలం,
ఏలూరు జిల్లా - 534406.
సెల్ నెంబర్ : 8074658363

నరసాపురం పురపాలక సంఘము

నరసాపురం పురపాలక సంఘము నందు 15 వ ఆర్థిక సంఘం నిధులు, గడప గడపకు మన ప్రభుత్వం (GGMP) మరియు మునిసిపల్ సాధారణ నిధులతో వివిధ పనులు చేపట్టుటకు

ఇ-ప్రొక్యూర్‌మెంటు షార్టు టెండరు నోటీసు
ఆర్.ఓ.సి.నెం.393/2022-ఇ1 మరియు 574/2023-ఇ2, తేది : 19-05-2023

1. బిడ్ అమ్మకం ప్రారంభ తేది మరియు సమయం	: 20-05-2023 ఉ.గం.11.30లకు
2. బిడ్ దాఖలు ముగింపు తేది మరియు సమయం	: 29-05-2023 సా.గం.4.00లకు
3. ప్రైస్ బిడ్ తెరచు తేది మరియు సమయం	: 29-05-2023 సా.గం.4.30లకు

ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండరు నోటీసు
ఆర్.ఓ.సి.నెం.645/2023-ఇ1. మరియు 171/2023-ఇ-2. తేది : 19-05-2023

1. బిడ్ అమ్మకం ప్రారంభ తేది మరియు సమయం	: 20-05-2023 ఉ.గం.11.30లకు
2. బిడ్ దాఖలు ముగింపు తేది మరియు సమయం	: 06-06-2023 సా॥గం.4.00లకు
3. ప్రైస్ బిడ్ తెరచు తేది మరియు సమయం	: 06-06-2023 సా॥గం.4.30లకు

తదుపరి వివరాలను www.eprocurement.gov.in లోని 'ఇప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నందు చూడవచ్చును.
నరసాపురం పురపాలక సంఘం, ఫోన్ : 0881- 4273578

డా॥ కె. వెంకటేశ్వరరావు, కమీషనరు
నరసాపురం మునిసిపాలిటీ